క్లుప్తంగా

మోతె పిచ్చిరెడ్డికి ఘన సన్మానం



పిచ్చిరెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన మోతె పిచ్చిరెడ్డిని ఉమ్మడి నల్లగొండ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మరో రెండు సంవత్సరాల పాటు ప్రభుత్వం పదవీకాలం పొడిగించడంతో గ్రామస్తులు ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేష్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి భిక్షం, నాయకులు సూదగాని లక్ష్మయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మల్లన్న, ఎల్లమ్మ మండుగ మహోత్సవానికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జే.కవిత రాఘవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాండు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆలయానికి వెండి అభయహస్తాలు బహూకరణ



వెండి అభయహస్తాలు బహూకరిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ మాధవి

ఆలేరురూరల్ : పట్టణంలోని దుర్గామాత ఆలయ వారోత్సవాల సందర్భంగా అమ్మవారికి ఆదివారం రూ.2లక్షల విలువగల రెండు అభయహస్తములు వైస్ చైర్మన్ మొరిగాడి మాధవివెంకటేష్, గీతా విద్యాసాగర్ దంపతులు కలిసి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

చావ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

తుర్కపల్లి : మండలంలోని రాంపూర్‌తండాలో చావ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని అడ్వకేట్ సిద్దిరాములు ప్రారంభించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు షుగర్, బీపీ, దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రామావత్ మంజుల మహేందర్‌నాయక్, వార్డుసభ్యులు నరేశ్ నాయక్, భూలీ, హిరాలాల్ పాల్గొన్నారు.

ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జూన్ 4న నిర్వహించే సీపీఐ ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, పార్టీ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అఖిలాష్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, నాయకులు బద్దం వెంకట్‌రెడ్డి, మల్లేశం, పెంటయ్య, వాహబ్, నరసయ్య, సత్యనారాయణ, శాంతమ్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రానికి చెందిన ఎల్.నర్సింహ ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆదివారం ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పంపిన రూ.10వేలు, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుత్త ప్రేంచందర్‌రెడ్డి రూ.5వేల ఆర్థికసాయాన్ని స్థానిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, గాలయ్య, భిక్షం, యాదిరెడ్డి, చిరంజీవి, చంద్రశేఖర్ ఉన్నారు.

బియ్యం పంపిణీ

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లిలో ఇటీవల మృతి చెందిన పలు బాధిత కుటుంబాలకు బీజేపీ నాయకుడు పడాల శ్రీనివాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఒక్కో కుటుంబానికి 50కిలోల చొప్పున 6 కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో మామిండ్ల కృష్ణ, పార్టీ ఉపాధ్యక్షుడు రాజుగౌడ్, నర్సింహ, గణేష్, కర్ణాకర్‌రెడ్డి ఉన్నారు.

నిధులున్నా.. పనులు సున్నా

- శిలాఫలకాలకే పరిమితమైన సీసీ డ్రెయినేజీల నిర్మాణ పనులు
- మున్సిపాలిటీ పరిధిలో 8కిలోమీటర్లకు రూ.2.40 కోట్ల నిధులు మంజూరు
- టెండర్లు పూర్తయి 6నెలలైనా పనులు ప్రారంభించని కాంట్రాక్టర్
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



2022లో ఏర్పాటు చేసిన శిలాఫలకం



గురుకుల పాఠశాల వద్ద మురుగు నీరు చేరి అధ్వానంగా మారిన దారి

మోత్కూరు : అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అనే చందంగా ఉంది మోత్కూరు మున్సిపాలిటీలోని పనుల పరిస్థితి. మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల్లో భాగంగా డ్రెయినేజీల నిర్మాణం కోసం మున్సిపల్ అధికారులు విలీన గ్రామాలైన కొండగడప, బుజిలాపురం గ్రామాలతో పాటు శివారు గ్రామాలైన జామచెట్లబావి, కొండాపురం, రాజన్నగూడెం, ధర్మాపురం గ్రామాల పరిధిలోని 12వార్డుల్లో సీసీ డ్రెయినేజీలు నిర్మించడానికి మున్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. అందులో భాగంగా టీయూఎఫ్ఐడీసీ గ్రాంట్ అంచనాలతో రూ.2.40 కోట్లతో 8కి.మీ మేర సీసీ డ్రెయినేజీల నిర్మాణానికి అధికారులు నిధులు మంజూరు చేశారు. ఇందులో భాగంగా బీఎస్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ 6నెలల క్రితం టెండర్ దక్కించుకుంది. అగ్రిమెంట్ చేసుకొని 6నెలల్లో పూర్తి చేయాల్సి ఉంది. గడువు తీరినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి నిర్మాణం పనులు చేపట్టలేదు.

2022లో పనులకు శంకుస్థాపన..

మున్సిపల్ కేంద్రంలో 8వ వార్డులో సీసీ డ్రెయినేజీల నిర్మాణానికి 16-11-2022న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఇప్పటి వరకు సదరు కాంట్రాక్టర్ ఎలాంటి నిర్మాణం పనులు ప్రారంభించలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు శిలాఫలకాలకే పనులు పరిమితమయ్యాయని, వేసవిలోనే డ్రెయినేజీల నిర్మాణం పూర్తి చేస్తే బాగుండేమోనని ప్రజలు కోరుతున్నారు. మురుగు, బురద, వరద వీధుల్లో చేరి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పలు కాలనీవాసులు అంటున్నారు. గురుకుల పాఠశాల బజారు రోడ్డుపై మురుగు నీరు ప్రవహించి రోడ్డు మూసుక పోయింది. మరో పక్క మురుగు పేరుకపోవడంతో పెద్ద ఎత్తున దోమలు ఇళ్లలోకి చేరి కుడుతున్నాయని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో డ్రెయినేజీల కోసం కేటాయించిన కోట్ల నిధులు వృథాగా మురిగిపోతున్నాయని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి కాంట్రాక్టర్ గ్రామాల్లో డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దుర్వాసన భరించలేకపోతున్నాం



ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల వద్ద మా ఇల్లు ఉంది. ఈ వీధిలో పెద్ద ఎత్తున నిరంతరం దారిపై మురుగు పారుతుంది. దీంతో దుర్వాసన భరించలేక పోతున్నాం. మరో పక్క దోమల దాడి తట్టుకోలేక పోతున్నాం. రాత్రి పూట నిద్రపట్టడం లేదు. మా ఇంట్లో వాళ్లమంతా పలుమార్లు జ్వరం బారిన పడ్డాం.

– ఆది సంపత్‌కుమార్, మోత్కూరు

త్వరగా డ్రెయినేజీలు నిర్మించాలి



పట్టణంలోని 7వవార్డు సినిమా థియేటర్ సమీపంలో మేము నివాసం ఉంటాము. మురుగు కాలువల నిర్మాణం కోసం ఎమ్మెల్యే కిశోర్ శంకుస్థాపన చేసి 6నెలలు దాటింది. ఇప్పటి వరకు ఎలాంటి నిర్మాణం పనులు చేపట్టలేదు. మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రయోజనం లేదు. త్వరగా డ్రెయినేజీల నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలి.

– గుండు శ్రీను, మోత్కూరు

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై నోటీసులు ఇచ్చాం

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఇప్పటికే మూడు నోటీసులు ఇచ్చాము. చివరి నోటీసులు స్పందించకుంటే చర్యలు తీసుకుంటాం. టెండర్ రద్దు చేసి రీకాల్ చేస్తాం. సదరు కాంట్రాక్టర్‌పై లీగల్‌గా చర్యలు చేపడతాం. త్వరలో నిర్మాణం పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

– సురేష్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్

అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సీసీరోడ్లు, అండర్ డ్రెయినేజీ మౌలిక వసతులు కల్పించి అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని 4వ వార్డులోని గుణంగారివాడ, 11వ వార్డులోని కేకే వీధి, ప్రగతినగర్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అలాగే వీధులన్నీ తిరుగుతూ ఆయా వార్డులో ఇంకా చేపట్టాల్సిన రోడ్లు, డ్రెయినేజీ తదితర పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే చాలా వార్డుల్లో 90శాతం పనులు పూర్తయ్యాయని, మిగతావార్డులన్నింటిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, కుమార్, రాజు, నాయకులు శ్రవన్, నర్సింహ, గిరివాసు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేకనే ఆరోపణలు

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేకనే కాంగ్రెస్, బీజేపీలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతు బంధు, దళిత బంధు, కల్యాణలక్ష్మి, ఆసరా, ఉచిత విద్యుత్, రైతు బీమా, చేనేత బీమా వంటి పథకాలను ఎందుకు అమలు చేయడం లేదో ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ప్రతిపక్షాలకు అధికార దాహం తప్ప ప్రజా సంక్షేమం పట్టడం లేదని తెలిపారు. నల్లధనం వెలికి తీస్తామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఎన్నికుట్రలు చేసినా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూడో సారి భారీ మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పున్న జగన్మోహన్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గొరిగె నర్సింహ, కన్నెబోయిన బలరాం, బందెల రాములు, రేఖ యాదయ్య, పోతరాజు సాయి, సంతోష్, శివ, రాము, నరేందర్, శేఖర్, రాము ఉన్నారు.

ఇంటి పన్ను తగ్గించేందుకు చర్యలు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పట్టణవాసులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో పెరిగిన ఇంటి పన్నులు తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఇంటి పన్నులను తగ్గించాలని, పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు వేస్తున్న జరిమానాలు వాహనదారులకు తొలగించాలని కోరుతూ ఆదివారం పట్టణ కేంద్రానికి చెందిన వర్తకసంఘం ప్రతినిధులు, స్థానికులు బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిశారు. అనంతరం సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటిపన్నుల విషయం సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. పట్టణానికి చెందిన వ్యక్తులకు ట్రాఫిక్ చలాన్లు విధించే విషయంలో ఇబ్బందులు కలుగకుండా ఉండే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం, నాయకులు ధనుంజయ్య, బాబాషరీఫ్, నవీన్‌రెడ్డి, పరమేష్, బాలకృష్ణ, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

వీర సావర్కర్‌కు ఘన నివాళి



స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

భువనగిరి : పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వీర సావర్కర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ చౌరస్తా వద్ద వీర సావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, బుర్ర రాకేష్, సీనియర్ నాయకులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్, శ్రీశైలం, శ్రీనివాస్, సంతోష్, విజయ్ పాల్గొన్నారు.

హిందూ వాహిని ఆధ్వర్యంలో..

హిందూ వాహిని పట్టణ శాఖ ఆధ్వర్యంలో వీర సావర్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద వీర సావర్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హిందూ వాహిని ప్రచార్ విభాగ్ రాష్ట్ర కన్వీనర్ గీస ఆనంద్, తెలంగాణ ప్రాంత కో కన్వీనర్ శేషసాయి, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం ప్రవీణ్, నాయకులు శివకుమార్, శ్రీధర్, రవికిరణ్, అనిల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టీఆర్ శతజయంతి



యాదగిరిగుట్టలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణాచారి తదితరులు

యాదగిరిగుట్ట : రాజకీయంతో పాటు, చలనచిత్ర రంగంలో రాణించిన గొప్ప నాయకుడు, నేటి తరం యుగ పురుషుడు ఎన్టీఆర్ అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కుందారపు కృష్ణాచారి అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి, వైకుంఠద్వారం వద్ద కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన, కార్మిక నాయకులు రేగు బాల్‌నర్సయ్య, పట్టణ అధ్యక్షుడు చిత్తర్ల కృష్ణ, సీనియర్ నాయకులు మచ్చ నర్సింహ, తుర్కపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

భువనగిరి : దివంగత సీఎం ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను ఆదివారం పట్టణంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్‌గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కుందారపు కృష్ణాచారి, పార్టీ జిల్లా నాయకులు దూసరి చంద్రశేఖర్‌గౌడ్, శ్రీనివాస్, విద్యాసాగర్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి, చిన్నకందుకూరు, పెద్దకందుకూరు గ్రామాల్లో ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వంగపల్లిలో అమ్మ ఒడి మానసిక దివ్యాంగుల అనాథాశ్రమంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కుందారపు కృష్ణచారి, బాలనర్సయ్య, బాబురావు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మీసాల నర్సింహ, పట్టణ అధ్యక్షుడు భైరు లక్ష్మయ్య, నర్ల రాజు, ఆకుల సత్యం, మహేశ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మాజీ సీఎం దివంగత ఎన్టీ రామారావు జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దామరోజు సత్యనారాయణచారి, మండల ప్రధాన కార్యదర్శి మహేశ్వరం వెంకన్న, వర్రె లింగయ్య, మైనార్టీ, బీసీ సెల్ అధ్యక్షుడు ఎండీ గాలిబ్, శ్రీనివాస్, ఎల్లేష్, జనార్దన్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

చౌటుప్పల్ : దివంగత సీఎం ఎన్టీ రామారావుకు వెంటనే భారతరత్న ప్రకటించాలని ఎన్‌టీఆర్ అభిమాన సంఘం రాష్ట్ర నాయకుడు దేప శ్యాంసుందర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల పరిధిలోని దండుమల్కాపురంలో ఎన్‌టీఆర్ శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

టీడీపీ ఆవిర్భావంతోనే సమాజంలో మార్పులు

చౌటుప్పల్ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో అనేక రకాల మార్పులు చోటుచేసుకున్నాయని టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ.హన్ను భాయ్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని రాంనగర్‌కాలనీలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని కేక్‌కట్ చేశారు. అదే విధంగా పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్న సీనియర్ కార్యకర్తలు శివగోని ఇస్తారి, తొర్పునూరి చంద్రయ్య, ఉష్కాగుల జంగయ్య, గంగాపురం దశరథలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నల్ల పర్వతాలు, యాట వెంకటేశం, సొప్పరి జంగయ్య, అశోక్ పాల్గొన్నారు.

రామన్నపేట : నందమూరి తారకరామారావు జయంతిని మండలంలోని వెల్లంకిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, నర్సింహ, గణేష్, మల్లేశం, మల్లేషం, రంగయ్య, అశోక్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వలిగొండ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



రాజాపేట : సమ్మేళనంలో పాల్గొన్న పారుపల్లి పాఠశాల పూర్వ విద్యార్థులు

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 1997- 98 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగస్వామి, సత్తయ్య, రేగు మల్లయ్య, భాస్కర్, బాలరాజు, నవీన్, రమేష్, జిలాని, ధనుంజయ్య, విద్యార్థులు దుబ్బ కిషన్, దోగిపర్తి సంతోష్, పొద్దగోని శ్రీనివాస్, మారోజు అనిల్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పారుపల్లి జెడ్పీ పాఠశాలలో 2007-2008లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలతో సన్మానించారు. అనంతరం విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ హెచ్‌ఎం ధర్మ గోవర్ధన్‌రెడ్డి, ఎండీ గౌసమియా, ఇప్ప సంజీవులు, సుదర్శన్, గ్రేస్ పాలియా, మహిపాల్, బాల సిద్ధులు, ప్రసందల, పూర్వ విద్యార్థులు రావుల ఉపేందర్, నరసింహులు, రమేష్, భాస్కర్, కృష్ణ, శేఖర్, శిరీష, స్వాతి, శ్వేత, కవిత, రజిత పాల్గొన్నారు.

శ్రీకంఠమహేశ్వర స్వామి, శ్రీదుర్గామాత ఉత్సవాలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం) : మండలంలోని మోదుభావిగూడెంలో శ్రీకంఠమహేశ్వర స్వామి, శ్రీదుర్గామాత ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామస్తులు వన భోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బబ్బూరి మాధవీ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, ఉప్పలయ్యయాదవ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, గ్రామ అధ్యక్షుడు శ్రీహరి, బీజేపీ నాయకులు బొట్టు అబ్బయ్య, ఇంద్రారెడ్డి, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని మోదీ



నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : ప్రధాని నరేంద్రమోదీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాడని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ప్రధాని మోదీ పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రారంభించడాన్ని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ దళిత సెల్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని, హిట్లర్ తుగ్లక్ పాలన గుర్తుకు చేసుకునే విధంగా మోదీ పని చేస్తున్నారని విమర్శించారు. భారత పార్లమెంటరీ వ్యవస్థలో కీలక స్థానంలో ఉన్న రాష్ట్రపతిని కించపరుస్తూ వారిని ప్రారంభోత్సవానికి పిలవకుండా అగౌరవపరచడాన్ని దేశంలోనే ప్రజాస్వామ్య వాదులందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ దళిత సెల్ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, కౌన్సిలర్లు పడిగెల రేణుకప్రదీప్, ఈరపాక నరసింహ, సుజాత్ అలీకౌసర్, ప్రకాష్‌చిన్న, యువజన కాంగ్రెస్ నాయకులు పుట్ట గిరీష్, సుధాకర్, ఉపేందర్, సల్మాన్, రవీందర్‌రెడ్డి, మహేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

జయమ్మ సేవలు మరువలేనివి

భువనగిరిటౌన్ : పట్టణానికి చెందిన ఆకుల జయమ్మ చేసిన సేవలు మరువలేనివని సామాజిక ఉద్యమ నాయకుడు కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద నిర్వహించిన జయమ్మ మూడో వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనాథ పిల్లలను, వృద్ధులను చేరదీసి వారికి సేవలు అందించిన ఘనత ఆకుల జయమ్మకే దక్కుతుందని అన్నారు. సభలో బట్టు రామచంద్రయ్య, రావుల రాజు, బర్రె జహంగీర్, ఇటుకల దేవేందర్, నాయకులు హరీష్, సత్యనారాయణ, సత్తెమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఘనంగా సురవరం ప్రతాప్‌రెడ్డి జయంతి

భువనగిరి టౌన్ : పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో సురవరం ప్రతాప్‌రెడ్డి 128 జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది యాదగిరిస్వామి పాల్గొన్నారు.

విరాళం అందజేత

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పంపిన రూ.25వేల విరాళాన్ని పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుత్త ప్రేంచందర్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

చౌటుప్పల్ నూతన సీఐగా దేవేందర్

చౌటుప్పల్ : పట్టణ నూతన సీఐగా ఎస్.దేవేందర్ బదిలీపై రానున్నారు. ప్రస్తుతం భువనగిరి సీసీఎస్‌లో ఉన్న ఆయనను ఇక్కడికి బదిలీ చేస్తూ రాచకొండ కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. నేడు (సోమవారం) సీఐగా ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాగా ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన మల్లిఖార్జున్‌రెడ్డి హైదరాబాద్‌లోని చర్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

పైసలిస్తేనే ధాన్యం బస్తాల ఎగుమతి

ఆలేరురూరల్ : ఆలేరు వ్యవసాయ మార్కెట్‌యార్డులో అధికారులు ధాన్యం ఎగుమతికి డ్రైవర్లతో కలిసి రైతుల నుంచి బస్తాకు రూ.3నుంచి రూ.4వసూలు చేస్తున్నారని మహిళా రైతు సీస లక్ష్మి ఆదివారం ఆరోపించారు. సీరియల్ ప్రకారం ధాన్యం బస్తాలు లోడ్ చేయడం లేదన్నారు. ఎవరు ముందుగా పైసలు ఇస్తేనే వారి ధాన్యం లారీలో లోడ్ చేస్తున్నారని వాపోయింది. దాదాపు 150బస్తాలు కాగా రూ.500 వసూలు చేశారని తెలిపింది. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

ఘనంగా కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం

ఆలేరురూరల్ : పట్టణంలో మూడు రోజుల పాటు కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దుర్గమ్మ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం కనకదుర్గాదేవి, మల్లీశ్వరస్వామి కళ్యాణోత్సవం, మంగళవారం అమ్మవారికి బోనాలు సమర్పణ, బుధవారం పట్టణవాసులు వన భోజనాలకు తరలివెళ్లనున్నారు. ఈ మూడు రోజులు ఆలయంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొల్పుల హరినాథ్ ఆదివారం తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మోటకొండూర్ : మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన ఆలేటి రాజలక్ష్మికి మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో భిక్షపతి, భాస్కర్, నరేందర్, కృష్ణంరాజుగౌడ్, లావణ్య ఉన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణంలోని రాంనగర్‌కాలనీలో డ్రెయినేజీ నిర్మాణ పనులను ఆదివారం స్థానిక కౌన్సిలర్ సుల్తాన్‌రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీవాసులు చెరుకు అశోక్, వెంకటేశం, జంగయ్య, దయాకర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ వీక్షించిన హరిశంకర్‌గౌడ్

ఆత్మకూరు(ఎం) : బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఆదివారం టీవీలో వీక్షించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, భిక్షపతి, నరేష్, మత్స్యగిరి ఉన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన జెడ్పీ హైస్కూల్ 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థి కావడి పరుశురామ్ అకాలంగా మరణించడంతో తోటి పూర్వ విద్యార్థులు ఆదివారం అతడి కుటుంబానికి రూ.12,500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో లింగానాయక్, జూపల్లి శ్రీకాంత్, రాజు, రమేష్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గుండాల : టెస్కాబ్ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అట్ల రంజిత్‌రెడ్డి నాయనమ్మ అట్ల గౌరమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో ఆదివారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ.ఖలీల్, నాయకులు గడ్డమీది పాండరి, సంగి వేణుగోపాల్, ఎం.బాల్‌రెడ్డి, కె.రాములు, సర్పంచ్ దార సైదులు, ఇమ్మడి దశరథగుప్త, శోభన్‌బాబు, అరవింద్, దయాకర్, యాదగిరి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.